# DIRECTORATE OF ADMISSIONS
# JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD

Kukatpally, Hyderabad - 500 085, Telangana, India.

**Notification for Six Months Online Certificate Courses - September-2026**

Advt. No.: JNTUH/Admissions/DILT/Certificate Courses/2026-27 **Date:01.09.2026**

Online applications are invited from the eligible **candidates, faculty members, working employees, and other interested candidates** who have completed or are pursuing any **Diploma / UG/PG Degree** in relevant branches of Engineering and Technology, with a minimum basic knowledge of computers, for admission in to the following **Six-Months Online Certificate Courses - September 2026**, offered by the **Directorate of Innovative Learning & Teaching (DILT), JNTUH, Kukatpally, Hyderabad,** for the Academic Year **2026-27** on or before **01.10.2026.**

| |
|---|
| 1. Data Analytics and AI-Powered Business Intelligence (DA & AI-PBI) |
| 2. Artificial Intelligence and Deep Tech (AI & DT) |

- For more details, visit website: **www.jntuh.ac.in** For any queries contact: **9154251963**
  e-mail: **pa2scdedirector@gmail.com**

Sd/- **DIRECTOR, DILT**

Sd/- **DIRECTOR, ADMISSIONS**

DIPR R.O.No.8957-PP/CL/ADVT/2026-27 Dt.31-08-2026

# జేఎన్‌టీయూలో ఎయిర్ వింగ్ ఏర్పాటుకు సన్నాహాలు

బాలానగర్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరక్టరేట్‌కు చెందిన సికింద్రాబాద్ గ్రూప్ 2, ఎయిర్ టెక్ స్క్వాడ్రన్ ఎన్‌సిసి అధికారులు మంగళవారం జేఎన్ టియుహెచ్‌ను సందర్శించారు. వర్సిటీలో ఎయిర్ వింగ్ విభాగం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో బృందం సభ్యులు ఆర్ఎస్. చౌహాన్,టి. ప్రకాష్, సందీప్‌రావు తదితరులు మౌలిక సదుపాయాలు, వసతులను పరిశీలించారు. ఎన్‌సీసీ ఎయిర్ ఖాళీలను 40 వరకు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి, స్పోర్ట్ సెక్రటరీ ఎన్ఎస్. దిలీప్, ఏఎన్‌ఓ లెఫ్టినెంట్ ఎల్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

◆ వర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సైన్స్ బ్లాక్ ఎదుట మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జీవి. నరసింహారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. క్యాంపస్‌లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించడానికి మొక్కలు నాటి రక్షించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఘురామ్, జాయింట్ రిజిస్ట్రార్ సుధామాధురి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి. భాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



**జేఎన్‌టీయూలో పర్యటిస్తున్న ఎయిర్‌వింగ్ అధికారులు**

# ఐసెట్ కౌన్సెలింగ్ నేడు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం మంగళవారం ఐసెట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ చెప్పారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం వరకు ప్రవేశాల విభాగంలో కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు.

## DIRECTORATE OF ADMISSIONS
## JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD
Kukatpally, Hyderabad - 500 085, Telangana, India.

**Notification for Six Months Online Certificate Courses – September-2026**

**Advt. No.: JNTUH / Admissions/DILT/Certificate Courses/2026-27** **Date:01.09.2026**

Online applications are invited from the eligible **candidates, faculty members, working employees, and other interested candidates** who have completed or are pursuing any **Diploma / UG / PG Degree** in relevant branches of Engineering and Technology, with a minimum basic knowledge of computers, for admission in to the following **Six-Months Online Certificate Courses - September 2026,** offered by the **Directorate of Innovative Learning & Teaching (DILT), JNTUH, Kukatpally, Hyderabad,** for the Academic Year **2026-27**on or before **01.10.2026.**

| |
|---|
| 1. Data Analytics and AI-Powered Business Intelligence (DA & AI-PBI) |
| 2. Artificial Intelligence and Deep Tech (AI & DT) |

For more details, visit website: **www.jntuh.ac.in** For any queries contact: **9154251963**
e-mail: **pa2scdedirector@gmail.com**

HINDU.

**Sd/-**
**DIRECTOR, DILT**

**Sd/-**
**DIRECTOR, ADMISSIONS**

DIPR R.O. No. : 482-PP/CL-AGENCY/ADVT/2026-27, Date: 31-08-2026.

## పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా భావించాలి



వన మహోత్సవంలో ప్రిన్సిపల్ నరసింహారెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతగా భావించాలని జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి అన్నారు. జేఎన్‌టీయూలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో సోమవారం వన మహోత్సవం నిర్వహించారు. ఆయన కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపల్ భవనం చుట్టూ, సైన్స్‌బ్లాక్ తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రఘురాం, జాయింట్ రిజిస్ట్రార్ సుధామాధురి, భాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- యూసీఈఎస్‌టీహెచ్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం
- ఆరోగ్యకరమైన క్యాంపస్ కోసం చెట్లు పెంచాలన్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి
- ప్రిన్సిపాల్ భవనం, సైన్స్ బ్లాక్ వద్ద చురుకుగా పాల్గొన్న సిబ్బంది






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** పర్యావరణాన్ని పరిరక్షించడం, పచ్చని ప్రకృతిని పెంపొందించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి స్పష్టం చేశారు. కళాశాలలోని జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో క్యాంపస్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాంపస్‌లో పచ్చని, ఆరోగ్యకరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడం, చెట్లను సంరక్షించడం అత్యంత ప్రాముఖ్యతతో కూడుకున్న అంశమని ఆయన నొక్కి చెప్పారు. కళాశాలలోని ప్రధాన (ప్రిన్సిపాల్) భవనం, సైన్స్ బ్లాక్ ఆవరణలో చేపట్టిన ఈ హరిత కార్యక్రమంలో కళాశాల బోధనేతర సిబ్బంది అత్యంత ఉత్సాహంగా, చురుకుగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పర్యావరణం పట్ల బాధ్యతను చాటిన ఈ కార్యక్రమంలో యూసీఈఎస్‌టీహెచ్ వైస్ ప్రిన్సిపాల్ ఏ. రఘురామ్, జాయింట్ రిజిస్ట్రార్ సుధా మాధురి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి. భాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రంజిత్ రెడ్డితో పాటు పలువురు అధికారులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.